రాగం: పహాడి

తాళం: ఆది

త్వమేవ శరణం త్వమేవ శరణం
కమలోదర శ్రీజగన్నాథా

1. వాసుదేవ కృష్ణ వామన నరసింహ
శ్రీసతీశ సరసిజనేత్ర
భూసురవల్లభ పురుషోత్తమ పీత
కౌసేయవసన జగన్నాథా

2. బలభద్రానుజ పరమపురుష దుగ్ధ
జలధివిహార కుంజరవరద
సులభ సుభద్రాసుముఖ సురేశ్వర
కలిదోషహరణ జగన్నాథా

s

3. వటపత్రశయన భువనపాలక జంతు
ఘటకారకరణ శృంగారాధిపా
పటుతర నిత్యవైభవరాయ తిరువేం-
కటగిరినిలయ జగన్నాథా